

బోథ్‌లో యూరియా కొరత

బోథ్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలో డీఏపీ కొరత తీవ్ర తరమైంది. రబీ పంటలు వేసిన రైతులకు డీఏపీ అవసరం కావడంతో డీఏపీ బస్తాల కోసం ఎదురుచూస్తున్నారు. డీఏపీ కొరత లేకుండా అధికా రులు చూడాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం జొన్న, మొక్కజొన్న పంట సాగుచేస్తుండడంతో డీఏపీ అవసరం ఏర్పడింది. కాగా ఈ విష యమై ఏవోను వివరణ డీఏపీ రాష్ట్రవ్యాప్తంగా కొరత ఉందని పేర్కొన్నారు.



● జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న కోర్టా-చనకా బ్యారేజీ

కోర్టా - చనకా ఇంకెన్నేళ్లు?

- ఎనిమిదేళ్లు గడుస్తున్నా అసంపూర్తిగానే పనులు
- నిధుల కొరతతో నిలిచిపోయిన సాగునీటి కాల్వల నిర్మాణం
- అంచనాలు పెంచినా.. ప్రయోజనం లేదు
- సాగునీరు అందక తీవ్ర నిరాశలో ఆయకట్టు రైతులు



హత్తిఘాట్ పంప్‌హౌజ్ కాలువ

ఆదిలాబాద్, డిసెంబరు26 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన కోర్టా-చనకా పనులు ఏళ్ల తరబడి కొనసాగుతూనే ఉన్నాయి. ఎనిమిదేళ్లు గడుస్తున్నా ఎకరం ఆయకట్టుకు సాగునీటిని అందించిన దాఖలాలు కనిపించడం లేదు. జిల్లా సరిహద్దుల్లో ప్రవహిస్తున్న పెన్‌గంగా నదిపై కోర్టా-చనకా బ్యారేజీ నిర్మాణం పనులకు అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయి. 2016లో రూ.386కోట్ల అంచనా వ్యయంతో కోర్టా-చనకా బ్యారేజీ నిర్మాణ పనులకు గతప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ బ్యారేజీ పనులు పూర్తయితే ఆదిలాబాద్, బోథ్ నియోజక వర్గాల్లో 50వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించే అవకాశం ఉంది. ఇప్పటికే ఎనిమిదేళ్లు గడిచి పోతున్నా పనులు పూర్తికావడం లేదంటున్నారు. పలుమార్లు గడువు సమయాన్ని పొడిగిస్తూ వస్తున్నా ఆశించిన ఫలితం కనిపించడం లేదంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు హత్తిఘాట్ పంప్‌హౌజ్ పనులను పూర్తి చేసి వెట్‌రన్ నిర్వహించినా ఇప్పటి వరకు ఆయకట్టుకు చుక్కనీరు అందడం లేదు. ఇదిగో బ్యారేజీ అదిగో పంప్‌హౌజ్ అంటూ ఆశలు చూపుతున్న అధికారులు ఆయకట్టుకు మాత్రం సాగునీరు అందించడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా కోర్టా-చనకా బ్యారేజీపై ప్రత్యేక దృష్టిని సారిస్తుందని అందరు భావించారు. కానీ యేడాది గడుస్తున్నా బ్యారేజీ కాలువల నిర్మాణ పనులు అడుగు ముందుకు పడినట్లు కనిపించడం లేదు. కొద్ది రోజులుగా ప్రభుత్వం ఊరిస్తూ వస్తున్న నిధుల విడుదలపై తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో ఆయకట్టు రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. కోర్టా-చనకాపై పెట్టుకున్న ఆశలను అన్నదాతలు వదిలేస్తున్నారు.

అరకొరగానే నిధులు..

కోర్టా-చనకా బ్యారేజీ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయిన సాగునీటి కాల్వలను నిర్మించేందుకు నిధుల కొరత తీవ్రంగా వెంటాడుతోంది. దీంతో సాగునీటి కాల్వల నిర్మాణం పనులు ముందుకు సాగడం లేదు. గత నెల రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ అకౌంట్‌లో రూ.70కోట్ల నిధులను జమ చేసినట్లు తెలుస్తోంది. ఈ నిధులతో సుమారుగా 700ల ఎకరాల వరకు భూసేకరణకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. మిగితా వెయ్యి ఎకరాలకు పైగాభూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. అరకొరగా నిధులు మంజూరు చేయడంతో పనులు అసంపూర్తిగానే కనిపిస్తున్నాయి. భూసేకరణ ప్రక్రియ పూర్తయితే కాల్వల నిర్మాణం పనులు పూర్తి చేయడానికి మరో రెండేళ్ల పాటు సమయం పట్టే అవకాశం ఉందంటున్నారు. వర్షాకాల సీజన్ తప్ప వేసవి, శీతాకాలం సమయంలోనే పనులు చేపట్టేందుకు అనుకూలంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. నిధులు లేవన్న కారణంగా పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. కనీసం హత్తిఘాట్ పంప్‌హౌజ్‌తోనైనా అందినకాడికి సాగునీటిని ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. 2025 యేడాదిలో సుమారుగా 25వేల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యం పెట్టుకున్న సరిపడా నిధులు లేకపోవడంతో ఆయకట్టుపై అనుమానాలే వ్యక్తమవుతున్నాయి.

కోట్లు ఖర్చు చేసినా నిరుపయోగమే..

జిల్లాలో 50వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించే ఉద్దేశ్యంతో కోర్టా-చనకా బ్యాంరేజీ నిర్మాణం పనులను చేపట్టారు. ఇప్పటి వరకు రూ.700 కోట్లకు పైగా అంచనాలను పెంచినా ఫలితం కనిపించడం లేదు. అంచనాలను పెంచి నిధులను మంజూరు చేయక పోవడంతో పనుల్లో పురోగతి కనిపించడం లేదు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో చేపట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదు. పదేళ్ల సమయంలో అర ఎకరం ఆయకట్టుకైనా సాగునీటిని అందించిన దాఖలాలు లేవు. దాదాపు బ్యారేజీ నిర్మాణం పనులు పూర్తయినా కాల్వల నిర్మాణం అసంపూర్తిగానే కనిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి కోర్టా-చనకా బ్యారేజీకి సంబంధించిన నివేదికలు పంపించినా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అడ్డగోలుగా అంచనాలు పెంచిన ప్రభుత్వం దాననుగుణంగా నిధులను విడుదల చేయక పోవడంతో పనులు అధ్వానంగా మారుతున్నాయి. ఇప్పటికే నిర్మించిన సాగునీటి కాల్వల్లో భారీగా పూడిక చేరి పిచ్చిమొక్కలతో కనిపిస్తున్నాయి. కనీసం అధికారుల పర్యవేక్షణ కూడా లేక పోవడంతో పనులు దారుణంగా మారుతున్నాయి. పలు చోట్ల సిమెంట్ పనులు పగుళ్లు తేలి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేస్తే రెండేళ్లలో పూర్తి స్థాయి ఆయకట్టుకు సాగునీటిని అందించే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. కానీ నిధుల విడుదలలో ప్రభుత్వం జాప్యం చేస్తే మరో నాలుగైదేళ్ల పాటు పనులు కొనసాగే అవకావం ఉంటుందన్న చర్చ సాగుతోంది.

నిధులు మంజూరు కాగానే పనులు చేపడుతాం..

: కె. రవీందర్ (ఈఈ పెన్ గంగా బ్యారేజీ)



కోర్టా చనకా బ్యారేజీ పనులు దాదాపుగా పూర్త య్యాయి. నిధులు మంజూరు కాగానే సాగునీటి కాల్వల నిర్మాణ పనులను చేపడుతాం. ఇటీవలే ప్రభు త్వం రూ.70కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలు స్తోంది. నిధులు రాగానే అవసరమైన భూసేకరణను చేపడతాం. 2025లో 25వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. కోర్టా-చనకా బ్యారేజీ, హత్తిఘాట్ పంప్‌హౌజ్ కాల్వల నిర్మాణం పనులను పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

న్యూడెమోక్రసీ పార్టీల విలీనసభను జయప్రదం చేయాలి

● జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటనారాయణ

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు26 (ఆంధ్ర జ్యోతి): సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో శని వారం న్యూడెమొక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెం కటనారాయణ కోరారు. గురువారం కొము రం భీం భవనంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వెంకటనారాయణ మాట్లాడుతూ విప్లకారుల ఐక్యత కోసం రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీనసభ ఈ నెల 28న జరుగుతుందన్నారు. దీనికి ప్రజలు పెద్దఎత్తున హాజరై జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సభకు ప్రధా నవక్తగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్‌సింగ్ ఖట్కర్ హాజరవుతారని తెలిపారు. అమరవీరుల ఆశ యసాధనకు పార్టీలు ఐక్యమవుతున్నా యన్నా రు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయ కులు గౌరాల సుభాస్, శేషారావు, అఖిల్, పీడీ ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎర్రాజిహరీష్, జిల్లా సహాయ కార్యదర్శి కనకదత్తు, పీవైఎల్ జిల్లా నాయకులు సుంగు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం రాష్ట్ర 4వ మహాస భలను జయప్రదం చేయాలని సీపీఎం ఏరి యా కమిటీ కార్యదర్శి లంకా రాఘవులు పిలు పునిచ్చారు. ఈ మహాసభలు సంగారెడ్డి జిల్లా లో జనవరి 25 నుంచి 28వరకు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఎం ఏరి యా కమిటీ సమావేశం నిర్వహించారు. అనం తరం పార్టీ నేతలతో కలిసి మహాసభల కర పత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఎం పార్టీ రాష్ట్ర మ హాస భల్లో రాష్ట్ర అభివృద్ధి- ప్రజా సమస్యలు భవి ష్యత్ పోరాటాలపై తీర్మానాలు చర్చలు జరు గుతాయని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికకర్షక ప్రజా వ్యతిరేక విధానా లు అవలంబిస్తుందన్నారు. ఆదాని, అంబాని పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ సామా న్య ప్రజలపై జీఎస్టీ పేరిట ఆర్థిక భారాలు మోపుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆరుగ్యారంటీల అమలు ఊసేలేదని ప్రజాపోరాటాలపై నిర్బంధాలు విధిస్తూ ప్రజా స్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. ఇందులో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూసం సచిన్, ఏరియా కమిటీ సభ్యులు ఎన్.స్వామి, గంగన్న, ఆత్రంకిష్టన్న,పొచక్క, వెంకన్న, గంగారాం, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు

గుడిహత్నూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాలికపై అత్యాచారం చేసిన నిం దితుడికి కఠినంగా శిక్షించేలా చర్యలు చేప ట్టాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి అన్నారు. నాలుగు రోజుల క్రితం మండలంలోని బాలికపై యువకుడు అత్యాచారానికి పాల్పడడంతో విషయం తెలు సుకున్న ఆమె గురువారం బాధితురాలి ఇంటికి వెళ్లి బాధిత బాలికను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలిక తల్లిదండ్రులుతో మాట్లాడి నిందితుడికి కఠిన శిక్ష పడే విధంగా కమిషన్ న్యాయం జరిగేలా చూస్తామని భరోసా నిచ్చారు. బాధితురాలికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అవసరమైన సహాయం అంది స్తామని అన్నారు. ప్రభుత్వం మహిళల పట్ల దాడులు, అత్యాచారాలు చేసే వారిపై కఠి నంగా వ్యవహరిస్తుందన్నారు. మహిళల రక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుం దన్నారు.

● కేసులో నిర్లక్ష్యం తగదు
● డీఎస్పీతో ఈశ్వరి బాయి

అనంతరం ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివ రాలు అడిగి తెలుసుకున్నారు. కేసు విష యంలో నిర్లక్ష్యం తగదని ఆమె అన్నారు. కాగా నిందితు డిపై పోక్సో ఎస్సీ , ఎస్టీ కేసు నమోదు చేశామని నిందుతుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని డీఎస్పీ వివరించారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఉట్నూర్, డిసెంబరు26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌జాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఉట్నూర్ మండల కేం ద్రంలోని ప్రెస్‌భవన్ వద్ద పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ వచ్చే జనవరి నెల 5న ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో గ్రౌండ్‌లో మధ్యాహ్నం రెండుగంటలకు పెద్దఎత్తున ఆదిలా బాద్ పెన్షన్ ఆక్రోష్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఏకీకృత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొన సాగించాలని, ఉద్యోగులకు సామాజిక భద్రత లేని ఈ పెన్షన్ విధానాన్ని విడనాడాలని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఏప్రిల్ 12,025 నుంచి అమలు చేయబోతున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీంను రద్దుచే యాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాథోడ్ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి అనక అవినాశ్, ఇంద్రవెల్లి మం డల అధ్యక్షులు జాదవ్‌మేఘనాథ్, నార్నూర్ మండల అధ్యక్షు లు కృష్ణ, గాదిగూడ మండల అధ్యక్షులు జాదవ్‌రంజిత్, సభ్యు లు పవన్, దేవ్, కైలాష్, శ్రీనివాస్, ప్రశాంత్, సాడిగేరాజు తది తరులున్నారు.

టీబీ రహిత సమాజం కోసం కృషి



అవగాహన కల్పిస్తున్న అధికారి

నేరడిగొండ, డిసెంబరు 26: టీబీ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని హెచ్‌ఈఓ పవార్‌రవీందర్ అన్నా రు. గురువారం మండలంలోని బుద్దికొండలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వంద రోజుల్లో అనుమానం ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి నమునాలు సేక రించాలన్నారు. నిర్థారణ అయితే ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. టీబీ అంటే భయ పడవద్దని టీబీ వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. సమావేశంలో సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, సాయన్న తదితరులున్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జికి సన్మానం


నియోజకవర్గ ఇన్‌చార్జిని కలిసిన సంఘం సభ్యులు

బోథ్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌ను గురువారం మండలంలోని కౌటా (బీ) గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ఇన్‌చార్జిని సన్మానించారు. రెడ్డి సంఘం భవనానికి అవసరమైన నిధులు ఇవ్వాలని కోరారు. అందుకు నియోజకవర్గ ఇన్‌చార్జి సానుకూలంగా స్పందించారని రెడ్డి సంఘం సభ్యులు పేర్కొన్నారు.

ధైర్యసాహసానికి గుర్తుగా వీర్ బాల్‌దివస్

● బీజేఎల్పీ నేత ఏలేటి


గురుద్వారలో మాట్లాడుతున్న ఏలేటి

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ బోయవాడలోని గురుద్వారలో గురువారం నిర్వహించిన వీర్ బాల్ దివస్‌లో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ధైర్య సాహసాలు, త్యాగానికి గుర్తుగా వీర్ బాల్ దివస్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సిక్కులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌పై రైతులకు అవగాహన

తానూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఏల్వీ గ్రామంలో బుధవారం ఆయిల్‌పామ్ నాటిన యాతాళం చిన్నారెడ్డి అనే రైతు తోటలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, ప్రీ యూనివక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించి అవగాహన సదస్సులో ఆయిల్‌ఫామ్‌లో పాటించాల్సిన జాగ్రత్తలు, పలు సూచనలను రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్‌లో మొదటి సంవత్సరం నుంచి నాలుగో సంవత్సరం వరకు వచ్చిన పూత గేలాలను తొలగించాలని, మూడు సంవత్సరాలు పూర్తి అయిన తోటలో వచ్చే సంవత్సరం క్రాప్ వస్తాయన్నారు. చీడపీడలు, సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఈ సందర్భంగా రైతుదినోత్సవాన్ని పురష్కరించుకొని రైతులను సన్మానించారు. కార్యక్రమంలో క్రాప్‌మేనేజర్ కర్నాకర్‌రెడ్డి, భైంసా డివిజన్ ఏరియా మేనేజర్ అడెపు శేఖర్, ఆయిల్‌పామ్ క్లస్టర్ యోగేష్, శంకర్, రైతులు పాల్గొన్నారు.

నవోదయ నమూనా పరీక్ష

కుంటాల, డిసెంబరు, 26 : (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాల స్థానిక సృజన విద్యా నిలయంలో గురువారం నవోదయ నమూనా పరీక్షను నిర్వహించారు. వచ్చే సంవత్సరం జనవరి 8న ప్రభుత్వం నిర్వహించనున్న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష కోసం విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ నమూనా పరీక్ష నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు కొత్త కాపు గంగన్న పేర్కొన్నారు. ఈ పరీక్షకు నియోజకవర్గంలోని ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పోటీ పరీక్షల్లో విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు ఈ పరీక్షలు ఎంతో దోహదపడుతాయని ఆయన పేర్కొన్నారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి


యూనియన్ బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న డీజీఎం అరుణ సవిత

గుడిహత్నూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ డీజీఎం అరుణ సవిత అన్నారు. గురువారం మండల కేంద్రంలో యూనియన్ బ్యాంకు నూతన శాఖను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైనసేవలు అందించడానికి అన్ని రకాల సౌకర్యాలతో నూతన శాఖను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఇది ఆరో బ్రాంచ్ అని యూనియన్ బ్యాంక్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అతి తక్కువ వడ్డీకి రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కిరణ్ మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే శీల, నాయకులు లాందడే నాగ్ నాథప్పా, కరాడ్ బ్రహ్మానంద్, జాదవ్ రమేష్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బాజీరావ్ బాబా విగ్రహ ప్రతిష్ఠాపన

తలమడుగు, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఖోడద్‌లో గురువారం ఆధ్యాత్మిక గురువు బాజీరావు బాబా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆధ్యాత్మిక గురువు బాజీరావు బాబా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా, భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. అనంతరం బాజీరావు బాబా చిత్రపటంతో ఎడ్ల బండిపై భాజాభజంత్రీలతో ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి శాస్త్ర సాంకేతిక యుగంలో మనిషికి ప్రశాంతత లేదన్నారు. దీంతో కొంతమంది అనారోగ్యం పాలవుతున్నారన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా. ఆధ్యాత్మిక గురువులు సూచించిన సన్మార్గంలో నడుచుకోవాలని కోరారు. అదేవిధంగా బాజీరావు బాబా చూపిన సన్మార్గంలో నడుచుకోవాలని. పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా ప్రదర్శించిన శబరిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ ఆనంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, చిలుకూరి వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, లింగారెడ్డి, జ్ఞానేశ్వరి పారాయణ సప్తహ సందర్భంగా మౌనిష్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించిన గ్రామస్తులు గంగారెడ్డి, వెంకటేష్, భోజరెడ్డి, లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.


బాబా విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మౌనీష్‌రెడ్డి

పిల్లలకు చరిత్ర తెలియజేయాలి

● ఎమ్మెల్యే పాయల శంకర్


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నేటి తరం పిల్లలకు చరిత్ర గురించి తెలియాల్సిన అవసరం ఉందని అప్పుడే వారు చరిత్ర సృష్టిస్తారని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. సాహిబ్జాదాలు బాబా అజిత్ సింగ్, బాబా జరుఝర్‌సింగ్, బాబా జోరావర్‌సింగ్, బాబా ఫతేసింగ్ త్యాగాలను స్మరించుకుంటు వీర్ బాల్ దివాస్‌ను నిర్వహించారు. గురువారం ప్రగతి స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, భారత మాత చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ గతంలో చరిత్రను కనుమరుగు చేయడంతోపాటు వక్రీకరించారన్నారు. సమాజం, దేశం కోసం కొంత చేస్తే కొండంతగా చేసి చూపించారన్నారు. దేశం కోసం సాహిబ్జాదాలు బాబా అజిత్ సింగ్, బాబా జరుఝర్‌సింగ్, బాబా జోరావర్‌సింగ్, బాబా ఫతేసింగ్ చేసిన పోరాటాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, అధినాథ్, బ్రహ్మానంద్, సల్ల విజయ్‌బాబు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి...

కంప్యూటర్ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. వనవాసి కల్యాణ్ పరి షత్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆదిలాబాద్‌లోని సరస్వతి శిశు మందిర్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. నేటి కంప్యూటర్ యుగంలో కం ప్యూటర్ విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. కంప్యూటర్‌తోనే ప్రపంచ మంతా ముందుకు వెళ్తుందన్నారు. వనవాసి కల్యాణ పరిషత్‌కు అవసర మయ్యే కంప్యూటర్లు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ఆదివాసులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి జన్ మన్ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసకుంటున్నారన్నారు. కార్యక్రమంలో వనవాసి కల్యాణ పరిషత్ నాయకులు అజయ్, నాగేశ్వర్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

ఏళ్ల నుంచి కార్యకర్తలు కన్న కలలకు అను గుణంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. గురువారం న్యూ హౌజింగ్ బోర్డు కాలనీలో నిర్మించిన నూతన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం ఆయన చాంబర్‌లో కూర్చోబెట్టి శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా అధ్య క్షులు కూడా ఎమ్మెల్యేను సన్మానించి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదుగురితో ప్రారంభమైన బీజేపీ నేడు బలంగా తయారైందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గందే కృష్ణకుమార్, విజయ్ కుమార్, ఆకుల ప్రవీణ్, లాలా మున్న, సుభాష్, సోమ రవి, ఆదినాథ్, వేణుగోపాల్, వేదావ్యాస్ పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

మావల : జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా నిర్మించిన జిల్లా బీజేపీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా ప్రత్యేకపూజలు చేసి బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, నాయకులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ కార్యాలయం సొంత భవనం పూర్తి కావాలని ఎప్పటినుంచో కన్న కల నేడు సాకారం అయిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, పట్టణ అధ్యక్షుడు లాల మున్న, సీనియర్ నాయకులు గందె కృష్ణ, గందే విజయ్. వేణు గోపాల్. అదీనాథ్. జోగు రవి. సోమ రవి. కృష్ణ యాదవ్ ఆకుల ప్రవీణ్ దినేష్, మాటోలియా, మయూర్ చంద్ర విజయ్, రాళ్ల బండి మహేందర్ బాబా రావు పటేల్, రాజన్న, దయాకర్, సుభాష్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ శత జయంతి ఉత్సవాలు


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు


మాట్లాడుతున్న నాయకులు విలాస్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు కట్ట చంద్రమౌళి, కట్ట కృష్ణస్వామి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ ఎదురుగా సీపీఐ శతజయంతి ఉత్సవాల సందర్భం గా బహిరంగ సభ నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ కార్యదర్శి జి.నారాయణ, సీపీఐ ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుత జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్, సీపీఐ జిల్లా కార్యవర సభ్యులు చిల్కా దేవిదాస్, మెస్రం భాస్కర్ పాల్గొని అంబేద్కర్ చౌక్ నుంచి పాతబస్టాండ్ వరకు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. సీపీఐ 100 సంవత్సరాల జెండాను సీపీఐ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ కార్యదర్శి జి.నారా యణ ఎగరవేశారు. అనంతరం సీపీఐ సీనియర్ నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జి.నారాయణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందన్నారు. నాటి నుంచి నేటి వరకు నిరంతరం పేద ప్రజల హ క్కుల కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తుంద న్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తుల గంగారెడ్డి, గెడం కేశవ్, షేక్ ఉస్మాన్, కళ్లెపెల్లి గంగయ్య, సీపీఐ నుబం ధం గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు గెడం కిష్టయ్య, వెంకటస్వామి, గణపతి, గజ్జరాం, వసంత్, రాం రెడ్డి, బత్తుల రాజన్న పాల్గొన్నారు.

నిర్మల్ కల్చరల్ : సీపీఐ శత వార్షికోత్సవ సమావేశం గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సహాయ కార్యదర్శి ఉపాలి అధ్యక్షతన వహించారు. జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ మాట్లాడుతూ... భారత దేశంలో మొట్టమొదటి పార్టీ సీపీఐ అని అన్నారు. లక్నోలో 1925లో కమ్యూనిస్ట్ ఆలోచన పరులు పార్టీని స్థాపించారన్నారు. దేశంలోని కార్మిక, ఉద్యోగ, రైతు, మహిళా, విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతా రామరాజు లాంటి ఎంతో మంది విప్లవ పోరాట యోధులు పార్టీ వైపు ఆకర్షితులయ్యారన్నారు. ఈ నెల 30న నల్ల గొండలో జరిగే శత వార్షికోత్సవ బహిరంగ సభ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎస్ఎన్. రెడ్డి, భూక్యా రమేష్, ముత్యం, నీలేష్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్ : అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి, వారి హక్కుల, రక్షణ కోసం కమ్యూ నిస్టు పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుం దని సీపీఐ జిల్లా నాయకులు గోవర్ధన్ పేర్కొ న్నారు. మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటైన సమా వేశం లో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన పోరాటాలు చేసి ఎన్నో విజయా లు సాధించిందన్నారు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రజెండాతోనే ఉద్యమాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పట్టణ అధ్యక్షులు నరేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు భోజన్న, గోదావరి, నరేష్, కార్తీక్, నితీష్ పాల్గొన్నారు.

దారి దోపిడీకి యత్నించిన నలుగురిపై కేసు

గుడిహత్నూర్ , డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో దారి దోపిడీకి యత్నించిన నలుగురు వ్యక్తులపై కేసునమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. బుధవారం రాత్రి వైన్స్ మూసి వేసి బండి సురేష్ అనే యువకుడు మోటార్ సైకిల్‌పై డబ్బులతో ఇంటికి వెళ్తున్నాడు. ఇది గమనించిన నలుగురు వ్యక్తులు వెంబడించి జాతీయ రహదారిపై మండల కేంద్రానికి సమీపంలో గల వంతెన వద్ద యువకుడు బండి సురేష్‌పై దాడి చేసి దోచుకునేందుకు ప్రయత్నించగా ప్రతిఘటించడంతో నలుగురు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దారి దోపిడీకి పాల్పడ్డ వ్యక్తులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

సమగ్రశిక్షా ఉద్యోగుల దీక్షకు ఎస్టీయూ మద్దతు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసన దీక్షలకు జిల్లా ఎస్టీయూ తమ పూర్తి మద్దతు ప్రకటించింది. గురువారం దీక్ష శిబిరం సందర్శించి అధ్యక్షుడు ఎస్.భూమన్న యాదవ్ మాట్లాడుతూ... సమ్మె నేపథ్యంలో ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపడం మానుకోవాలన్నారు. వారి న్యాయమైన సర్వీస్ క్రమబద్ధీకరణ, విద్యాశాఖలో విలీనం తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అధికార ప్రతినిధి నియామకం

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా మాదిగల అంబేద్కర్ సంఘం అధికార ప్రతినిధిగా బొడ్డు నరేష్ నియమితులయ్యారు. చించోలి గ్రామానికి చెందిన ఈయనను నియమించినట్టు గురువారం జిల్లా అధ్యక్షుడు నిగులపు లింగన్న ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు నియామకం జరిగిందన్నారు.

వైఎస్‌ఆర్ కాలనీలో సౌకర్యాలు కల్పించండి

● ఎమ్మెల్యేకు ఆదివాసీల వినతి

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ వైఎస్‌ఆర్ కాలనీలో నివాసముంటున్న ఆదివాసీలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని గురువారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఆదివాసి గిరిజన సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. మంచినీటి కొరత తీర్చాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం, మురికి కాలువలు, రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. భీమ్‌రావు, ఆనంద్, అర్జున్, తొడసం శంభు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక మహాసభలు జయప్రదం చేయాలి : యూటీఎఫ్

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రేపటి నుంచి మూడు రోజులపాటు నల్లగొండలో జరిగే ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలు జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ నిర్మల్ జిల్లా శాఖ పిలుపు నిచ్చింది. గురువారం గోడప్రతి ఆవిష్కరించారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించిందన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. శంకర్, పి.అశోక్, నాయకులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎస్ఐ కలీం

భీంపూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బెల్సారీ రాంపూర్‌లో గురువారం కబడ్డీపోటీలు ప్రారంభించారు. ఎస్ఐ మహ్మద్ కలీం మాజీ ఎంపీపీ కుడిమేత సంతోష్, భీంపూర్ మాజీ సర్పంచ్ మడావి లింబాజీతో కలిసి భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో విజయ్, రితేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల జేఏసీ కమిటీ ఎన్నిక

ఇంద్రవెల్లి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఐకేపీ వీవోఏల నూతన జేఏసీ మండల కమిటీని గురువారం మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఆలయ ఆవరణలో సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ ఫిరోజ్, ప్రధాన కార్యదర్శిగా కోట్నాక్ బారిక్‌రావు, ఉపాధ్యక్షురాలిగా గిరి మతూర, కోశాధికారిగా ఆత్రం నందిని, కార్యవర్గ సభ్యులుగా జైపాల్, వినోద్, రాందాస్, జానకి, సునీతలను ఎన్నుకున్నారు.


సమావేశమైన ఐకేపీ వీవోఏలు

చెత్త వాహనంలో పసికందు


పసికందును 108 సిబ్బంది తీసుకెళ్తున్న దృశ్యం

నిర్మల్ అర్బన్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన పసికందును గుర్తుతెలియని వ్యక్తులు చెత్త వాహనంలో పడేశారు. మున్సిపల్ కార్మికులు ఎప్పటిలాగే చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించే క్రమంలో మార్గమధ్యంలో ఓ కవర్ కింద పడింది. దీన్ని గమనించిన సదరు కార్మికులు కవర్ తీసి చూసేసరికి ఆడశిశువుగా గుర్తించామన్నారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారాన్ని తెలపడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునామన్నారు. పసికందుకు సంబంధించిన పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నేరడిగొండ, డిసెంబరు 26: 2లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. మండలంలోని కుమారి గ్రామానికి చెందిన పి.రుక్మబాయి రూ.22500, పి.కాసి రామ్‌కు రూ.27వేలు, ఇచ్చోడ మండలంలోని సాత్‌నంబర్ గ్రామానికి చెందినాజదవ్‌కౌసల్యకు రూ.25,500, ముక్ర (బీ) గ్రామానికి చెందిన ముసిరబికి రూ.19,500, నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన సాయిచరణ్‌తేజ్‌కి రూ.18వేలు, జి.ప్రవీణ్‌కిరూ.18వేలు, డి.సునితకి రూ.24వేలు, ఎస్.లక్ష్మీకి రూ.20,500, ఆర్.రాజేశ్వర్‌కు రూ.27వేలు, సిరికొండ మండలంలోని సోంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్‌కి మంజూరైన రూ.27,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం నేరడిగొండ మండల కేంద్రంలో గల బోథ్ ఎమ్మెల్యే నివాసంలో అనిల్‌జాదవ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ రాథోడ్‌సజన్, శ్రీకాంత్, చంద్రశేఖర్, రుక్మన్‌సింగ్, శ్రీధర్‌రెడ్డి, మారుతి, దేవేందర్‌రెడ్డి, పండరి, ప్రతాప్, అభిరాంరెడ్డితో పాటు మందుల రమేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

'అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి'

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పీఆర్టీయూ తెలంగాణ ఆది లాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆడెనూర్‌సింగ్ అధ్యక్షతన బీసీ భవన్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తీర్మానించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. 317 జీవో బాధి తులకు అందరికీ న్యాయం చేయాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల స్థానంలో ఇస్తున్న డిప్టేషన్లను రద్దు చేస్తూ వారి సమ స్యని సత్వరగా పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన ప్రభుత్వసంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను త్వరగా పరి ష్కరించాలని, గిరిజన విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషిచేయాలని కోరారు. సమా వేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు ఆడె నూర్‌సింగ్, నర్ర నవీన్ యాదవ్, రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు విఠల్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి మోహన్ సింగ్, జిల్లా కోశా ధికారి ముజీబ్, జిల్లా గౌరవాధ్యక్షులు దాసరి బాబు, వివిధ మండల అధ్యక్ష ప్రధా న కార్యదర్శులు సంతోష్, రమేష్, రామేశ్వర్, గణేష్, రాజేశ్వర్, దేవిచంద్, వేణు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఆడె నూర్‌సింగ్

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్

ఉట్నూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దశల వారిగా పరిష్కరిస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మబొజ్జుపటేల్ పేర్కొన్నారు. గురువారం ఉట్నూర్ గ్రామంలో రూ20 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం ఆహర్నిశలు కృషిచేస్తుందన్నారు. గ్రామాల రూపురేఖలను మార్చడానికి ప్రభుత్వం ముందడుగు వేసిందని, సమస్యలు ఉన్న ప్రతిచోట అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలిపారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సామ ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్‌ఖయ్యుం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగ్బాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసండ్ల ప్రభాకర్, మర సుకోల తిరుపతి, రాజేశ్‌నాయక్, అన్నపూర్ణ, రాజుక్క, అరికెలా అశోక్, ఖలీంపాషా, సిడం శేషు, భీము, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్



ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధులు

శీతాకాల వ్యాధులతో వృద్ధుల విలవిల

భైంసా, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో వ్యాధుల బెడద పెరిగింది. ప్రధానంగా చలి తీవ్రతతో ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయి. శీతకాలపు వ్యాదులతో వృద్దులు విలవిలాడిపోతున్నారు. తీవ్రరూపం దాల్చిన చలితో వృద్ధులు అవస్థలు పడుతున్నారు. దగ్గు, దమ్ము లాంటి శ్వాసకోశ సంబంధిత వ్యాదులతో అస్వస్థత చెంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్సల కోసం వస్తున్న వారిలో వృద్దులే ఎక్కువగా ఉంటున్నారు. చలి బెడదతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్న వృద్దులు ఆసుపత్రులలో చేరి వైద్య సేవలు పొందుతున్నారు. భైంసా ఏరియా ఆసుపత్రిలోని అవుట్ పేషెంట్ విభాగంలో నిత్యం 550 మందికి రోగులు చికిత్సల కోసం వస్తుండగా ఇందులో శ్వాస సంబంధిత వ్యాదుల వైద్య సేవల కోసం వచ్చే బాధితులే అధికంగా ఉంటున్నారు. ఇక ఇన్ పేషెంట్ విభాగంలో రోజు పాతిక మందిపైగా చేరి చికిత్సలు పొందుతున్నారు. గురువారం ఆసుపత్రిలోని క్యాజువాలిటి వార్డులో ఇన్‌పెషెంట్లుగా చేరి చికిత్సలు పొందిన వారిలో వృద్దులే అధికంగా ఉన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల వైద్య సేవలు పొందే వారి సంఖ్య అధికంగా ఉంటోంది.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పూజ



మాట్లాడుతున్న డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు

బోథ్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిధానంలో గురువారం గ్రామానికి చెందిన ప్రశాంత్ స్వామి సమక్షంలో అయ్యప్ప భిక్ష పూజా కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ హాజరయ్యారు. మాలధారణతో మానసిక ప్రశాంతత ఆరోగ్యం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతీఒక్కరు మానసిక ప్రశాంతత కోసం దైవచింతన అలవర్చుకోవాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించాలి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సీఎం కప్ రాష్ట్ర పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించాలని డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. ఈనెల 27 నుంచి హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు జిల్లా క్రీడాకారులు గురువారం బయల్దేరి వెళ్లారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సుల్లో సౌకర్యాలు కల్పించి సాగనంపారు. ఈ సందర్భంగా డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ, మండల, అర్బన్, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. బాస్కెట్ బాల్, అత్యాపత్య, కిక్ బాక్సింగ్ జిల్లా జట్లు ఆదిలాబాద్ నుంచి బయల్దేరాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి రాష్ట్రపాల్, హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి హరిచరణ్, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

● కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి



నక్కలవాడ గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాట్లాడుతున్న గజేందర్

బోథ్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరికి దైవచింతన అవసరమని దైవ కార్యక్రమాలతో మనిషిలో మార్పు సంభవిస్తుందని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నక్కలవాడ గ్రామంలో జరిగిన హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం దైవ చింతన ధ్యానం ఎంతో అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి యంత్రంలాగా మారిపోతున్నాడని రాత్రి పగలు అని తేడా లేకుండా నిమగ్నం అవుతున్నారన్నారు. అయితే పని ఒత్తిడి వల్ల మానసిక ప్రశాంతత దెబ్బతిని బీపీ షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు సోకుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ భగవంతుని పూజించుకునేందుకు మందిరాలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పి.చంటి, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, మాజీ ఎంపీటీసీలు మహేందర్, షేక్ రజియా బేగం, నాయకులు శంకర్, లింగారెడ్డి, రాజురెడ్డి, సాయన్న, జాదవ్, ఉమేష్, సంజీవ్, కేశవ్, సీనియర్ నాయకుడు గంగాధర్, గంగారం, కుర్మే దేవేందర్‌రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

నేరడిగొండ, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండలంలోని కుమారి గ్రామంలో శబరిమాత ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శబరిమాత భక్తులు ఆడే గజేందర్‌ని శాలువాతో సన్మానించారు. ఆ లయాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఆడే గజేందర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు, కార్యకర్తలు, శబరిమాత ఆలయకమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు న్నారు.

పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహాల తొలగింపు



బోథ్‌లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేద పండితులు

బోథ్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పాత సినిమా థియేటర్ ఆవరణలో ఉన్న కొట్టాల పోచమ్మ విగ్రహాల తొలగింపు కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. పాత విగ్రహాల తొలగింపు తర్వాత ఆలయంలో నూతన ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ కమిటీ వారు నిర్ణయించుకున్నారు. అయితే అందులో భాగంగానే గురువారం వేద పండితులు భానుమూర్తి శర్మ పండరి పంతులు కలిసి పూజా కార్యక్రమం హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొట్టాల పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

నిర్మల్ రూరల్, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహిస్తూ యువత తాము ఎంచుకున్న క్రీడల్లో శిక్షణ పొందడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిలోని క్రీడా నైపుణ్యాలు వెలికి తీయాలని ప్రభుత్వ లక్ష్యం ఉన్నతంగా ఉన్న క్షేత్రస్థాయిలో అధికారులు నాటి ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. నిర్మల్ మండలంలోని పలు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితమయ్యాయి. అలాగే మందు బాబులకు అడ్డాలుగా మారాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించాలని పలువురు కోరుతున్నారు.

యాసంగి పంటలకు గడ్డెన్న వాగు ప్రాజెక్టు నీరు

భైంసా, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆయకట్టులోని యాసంగి పంటలకు సాగు నీటిని అందించేందుకు గాను గడ్డెన్నవాగు ప్రాజెక్టు నిర్వహణాధికారులు చర్యలు చేపట్టారు. ప్రాజెక్టులో సమృద్ధిగా నీటి నిల్వలు ఉండటంతో పంటలకు చివరి వరకు సాగు నీటిని సరఫరా గావించేందుకు గాను కార్యచరణ ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగానే వారం రోజుల క్రితం ప్రాజెక్టు నిర్వాహణాధికారులు ఆయకట్టు పరిధిలో సాగులోనున్న పంటల కోసం గాను ప్రధాన కాలువ ద్వారా 40 క్యూసెక్కుల నీటి విడుదల చేపట్టారు.ఏప్రిల్ మాసం వరకు సాగునీటి సరఫరా కొనసాగించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఆయకట్టులో వరి నారు మళ్లు వేయడం అధికమవ్వగా జొన్న, మొక్కజొన్న తదితర పంటలు సాగు జోరుగా కొనసాగుతోంది.

● ప్రాజెక్టులో 1.525 టీఎంసీ నీటి నిల్వలు

గడ్డెన్నవాగు ప్రాజెక్టులో ప్రస్తుతం నీటి నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 1.852 టీఎంసీలు(358.7 మీటర్లు) ఉండగా ప్రస్తుతం 1.525 టీఎంసీల (358.1 మీటర్లు) నీటి నిల్వలు ఉన్నాయి. ప్రతికూల పరిస్థితులతో యాసంగిలో ఆయకట్టు రైతాంగం 9 వేల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తారు. ఈ పంటల కోసం గాను 0.7 టీఎంసీల నీటి అవశ్యకత ఉంటుంది. అంతేకాకుండా ప్రాజెక్టు నీటి నిల్వల నుంచి మిషన్ భగీరథ కోసం గాను 0.3 టీఎంసీల నీటి అవసరముంటుంది. ప్రాజెక్టు ద్వారా సాగు,తాగు నీటి సరఫరా కోసం గాను 1 టీఎంసీల నీటి అవశ్యకత ఉండగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1.525 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ఆయకట్టు భూములకు, మిషన్ భగీరథ పథకానికి సరిపోయేంతగా సాగు,తాగు నీరు అందనుంది.



గడ్డెన్నవాగు ప్రాజెక్టు



గడ్డెన్న వాగు ప్రాజెక్టు నీటి నిల్వలు



ప్రధాన కాలువ ద్వారా సాగు నీరు

సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి

● తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్

ఇంద్రవెల్లి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం స మగ్ర శిక్ష ఉద్యోగుల 17వ రోజు సమ్మెలో భాగంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మద్దతుతో భారీ పాదయాత్రకు పోలీసు బందోబస్తు మధ్య ముత్నూర్ గ్రామంలోని ఆదివాసీ పోరాట యోధుడు కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీ ప్రారంభించి ఇంద్రవెల్లి ఆది వాసీ గిరిజన అమరవీరుల స్థూపం ఐదు కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆదివాసీ గిరిజన అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. నిరసన కార్యక్రమంలో పాల్గొని సమ్మెకు మద్దతుగా సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు 17 రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం కనీసం వారితో మాట్లాడే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. సుమారు 20 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తుంటే రెగ్యులర్ చేయకపోవడం సమంజసంకాదన్నారు.



ముత్నూర్ గ్రామం నుంచి పాదయాత్ర నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

● సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి

సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరినీ విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. రీఎంగేజ్ విధానం తొలగించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. 17 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెలో ఉండడం వల్ల ఎంఈవో, డీఈవో కార్యాలయాలు మూతపడ్డాయని అన్నారు. విద్యాశాఖ పరిపాలన పూర్తిగా స్థంభించిపోయిందన్నారు. కేజీబీవీ, యూఆర్ఎస్ పాఠశాలల్లో బోధన కొనసాగడం లేదన్నారు. పాఠశాల విద్యాశాఖలో యూడైస్, అపార్, మధ్యాహ్న భోజనం ఆన్‌లైన్ పనులు కుంటు పడ్డాయని వివరించారు. మా సమస్యలపై తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి, రెగ్యులర్ చేస్తామన్న హామీని నెరవేర్చాలని కోరారు. తమ సమస్యలు తీర్చే వరకు సమ్మె కొనసాగు తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్, జిల్లా అధ్యక్షురాలు గేడం ప్రియాంక, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావ్, మండల అధ్యక్షుడు పూర్క చిత్రు, గౌరవ అధ్యక్షుడు జుగ్నాక్ భారత్ తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

● భారీ బందోబస్తు

ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ గౌడ్, ఉట్నూర్ సీఐ మొగిలి ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల పాదయాత్రకు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మండల విద్యా వనరుల కేంద్రాలకు తాళం

తాంసి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గత 14 రోజులుగా ఎంఆర్‌సీలకు తాళంపడ్డాయి. మండల విద్యా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో పనిచేసే సిబ్బంది సీసీవో, ఎంఐఎస్, మెసెంజర్లు, ఐఆర్పీలు, సీఆర్పీలు, పీటీఐలు అంద రూ డిసెంబర్ 10 నుంచి సమ్మెలోకి వెళ్లారు. దీంతో జిల్లాలోని అన్ని మండల విద్యావనరుల కేంద్రాలకు తాళం వేసి కనిపిస్తున్నాయి. మండలంలో విద్యా వ్యవస్థకు సంబంధించిన చాలా రకాల పనులు స్తంభించి పోయాయి. మధ్యాహ్న భోజనం బిల్లులు, యుడైస్ ప్లేస్‌కు సంబంధించిన పనులకు సంబంధించిన పనులు పాఠశాల పర్యవేక్షణకు సంబంధించిన పనులు ఇలా మండల విద్యా వ్యవస్థలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎం ఆర్‌సీ సిబ్బంది అంతా సమ్మెబాట పట్టడం వలన మండలంలో విద్యావ్యవస్థ కుంటుపడింది. ఎన్నికల సమయం లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి హామీని నిలబెట్టకపోవడంతో సమ్మెకు దిగారు. ఇది కేవలం థామ్సన్ మండలం పరిస్థితి కాదు జిల్లా వ్యాప్తంగా నెల కొన్న పరి స్థితి ఎంఆర్పీ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్, సారథిలో మాట్లాడుతూ తమను రెగ్యులర్ చేసేంత వరకు పోరాటం చేస్తామ న్నారు. చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నామని వెంటనే తమకు న్యాయం చేయాలని కోరారు.



మూతపడి ఉన్న విద్యావనరుల కేంద్రం

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెతో మండల విద్యా వనరుల కేంద్రాలు మూత



ఉట్నూర్‌లో మూసివేసిన మండల విద్యావనరుల కేంద్రం

ఉట్నూర్, డిసెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): 19 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలకు శ్రీకారం చుట్టడంతో జిల్లాలోని మండల కేంద్రాల్లో ఉన్న మండల విద్యా వనరుల కేంద్రాలు మూతపడ్డాయి. వివిధ మండల విద్యా వనరుల కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది అందరూ సమ్మెలో పాల్గొంటున్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత19 రోజులుగా సమ్మెను కొనసాగిస్తున్న ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడం లేదు.తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యావ్యవస్థ పూర్తిగా కుంటు పడిపోయిందని పరిశీలకులు అంటున్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు. 2023 సెప్టెంబర్ 13న వరంగల్ ధర్నా పాయింట్ లో చేసిన వాగ్దానాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మాట నిలుపుకోవాలని అంటున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె వల్ల పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో వేతనాలు అందకుండా పోతాయని అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని పరిశీలన కోరుతున్నారు.

40 ఏళ్లకు కలుసుకున్నారు



40 ఏళ్లకు ఒకే వేదిక వద్ద కలుసుకున్న కాలేజీ స్నేహితులు

నిర్మల్ అర్బన్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వారంతా 1985-87 విద్యా సంవత్సరంలో నిర్మల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు. అప్పట్లో వీరంతా ఎంపీసీ గ్రూప్‌లో విద్యనభ్యసించారు. ప్రస్తుతం వీరంతా దూర ప్రాంతాలలో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో స్థిరపడ్డారు. అయితే 40 ఏళ్ల తర్వాత వీరంతా ఒక్కచోట కలుసుకొని తమ అప్పటి జ్ఞాపకాలను పంచుకున్నారు. అప్పటి కాలేజీ అనుభవాలను ఒకరికొకరు వివరించుకొని తమ కుటుంబ సభ్యులకు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడ్డ మైల్ స్టోన్ డెవలపర్స్ అధిపతి గడ్డం రామకృష్ణారెడ్డి (రాంకీ) తన చిన్ననాటి ఇంటర్మీడియట్ క్లాస్మేట్స్ కుటుంబ సభ్యులందరినీ ఒకే వేదిక పైకి తీసుకువచ్చారు. అప్పటి అనుభవాలను పంచుకునే విధంగా చొరవ తీసుకున్నారు. అలాగే గోవాలో టౌన్ ప్లానింగ్ శాఖలో మెంబర్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న అశోక్ కుమార్, సాఫ్ట్‌వేర్ సంస్థ ను నిర్వహిస్తున్న డి.రాజశేఖర్, సివిల్ ఇంజనీర్‌గా ఆర్కిటెక్చర్‌గా కొన సాగుతున్న మాన్పురి కిషన్‌లు ఈ ఏర్పాట్లకు సహకరించారు. దీంతో ఏళ్ల క్రితం ఇక్కడి జూనియర్ కాలేజీలో చదువుతున్న వారంతా తమకుటుంబ సభ్యులతో కలిసి ఒకేచోటకు చేరుకొని తమ పూర్వ అనుభవాలను చెప్పుకుంటూ స్నేహ బంధాన్ని చాటి చెప్పారు. ప్రతి ఏటా ఇలాగే కలుసుకోవాలని వారంతా నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్, శంకర్, నరహరి, గంగాధర్, రాజేందర్, రాజు, విద్యాసాగర్, చారి, విశ్వేశ్వర్ రావు, జల్దా రమణ, నాగ భూషణం దంపతులతో పాటు గడ్డం రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 27.8, కనిష్ఠం 20.6
నిర్మల్ జిల్లా వార్తలు
8
శుక్రవారం 27 డిసెంబరు 2024

నేడు పెన్షనర్లకు ఉచిత కంటి పరీక్షలు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలోని పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు ఎంసీ లింగన్న తెలిపారు. ఉదయం 10:30 గంటలకు పెన్షనర్ల సంఘ భవనంలో నిర్వహించే శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. గ్లోబల్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ హైదరాబాద్ వారు పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఆపరేషన్ చేస్తారన్నారు.


ఇసుకను తరలిస్తున్న దృశ్యం


స్వర్ణ వాగులో నుంచి ఇసుకను తీసుకున్న దృశ్యం


కొత్త పద్ధతులతో ఇసుకను బయటకు తీసిన దృశ్యం

ఇసుక తవ్వకాలపై నిఘా!

- వాగుల చుట్టూ సీసీ కెమెరాలు
- ఇసుక అక్రమ తవ్వకాలపై రంగంలోకి కలెక్టర్
- మూడు శాఖలతో మండలాల వారీగా కమిటీలు
- వీడీసీల వేలంపైనా నజర్
- ఇక నిరంతర తనిఖీలు

నిర్మల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లాలో కాసుల వర్షం కురిపిస్తున్న ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై కలెక్టర్ కొరడా ఝులిపించేందుకు సిద్ధమవుతున్నారు. ఇసుక తవ్వకాలు, సరఫరాపై ఇకపై పెద్దఎత్తున నిఘా పెట్టే దిశగా కలెక్టర్ కసరత్తు మొదలుపెట్టారు. దీనికి అనుగుణంగా అన్ని ఇసుక లభ్యమయ్యే వాగుల వద్ద సీసీ కెమెరాలతో ఇక నిఘా పెట్టబోతున్నారు. ఇసుక లభ్యమయ్యే అన్ని వాగుల చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అక్రమార్కుల కార్యకలాపాలపై దృష్టి పెట్టబోతున్నారు. కాగా ఇక అక్రమ దందాను అరికట్టేందు కోసం రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖతో కలిపి మండలాల వారిగా నిఘా కమిటీలను ఏర్పాటు చేయబోతున్నారు. రోజూ ఉదయం నుంచి రాత్రివరకు రెవెన్యూ మైనింగ్, పోలీసు అధికారులు వాగులవద్ద తనిఖీలు చేపట్టేలా కలెక్టర్ కార్యాచరణ రూపొందించారు. వాగుల వద్ద ఏర్పాటుచేయనున్న సీసీ కెమెరాలను సంబంధిత పోలీస్‌స్టేషన్లు, రెవెన్యూ ఆఫీస్‌లకు లింకేజీ చేయనున్నారు. దీనికారణంగా వాగులలో ఇసుక తవ్వకాలు జరుగుతున్న సమాచారం అధికారులకు ఎప్పటికప్పుడు తెలిసిపోనుంది. దీంతోవారు ఆకస్మిక తనిఖీలుచేపట్టి ఇసుక తవ్వకాలను అడ్డుకోవడమే కాకుండా తవ్వకాలు జరుగుతున్న వారిపై కేసులను నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. కాగా గత కొంత కాలం నుండి జిల్లాలో అనేక వాగులు, కుంటలలో పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రతి రోజు లక్షల రూపాయల విలువైన ఇసుకను అక్రమ పద్ధతుల్లో తవ్వకాలు జరిపి దూర ప్రాంతాలకు తరలించి పెద్దమొత్తంలో వ్యాపారం కొనసాగిస్తున్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న నిర్మాణాల కారణంగా జిల్లాఅంతటా ఇసుకకు భారీగా డిమాండ్ కొనసాగుతోంది. ఈడిమాండ్‌ను ఆసరాగా చేసుకుంటున్న కొంతమంది ఇసుకను వ్యాపార మార్గంగా ఎంచుకుంటున్నారు. రాజకీయనాయకుల అండదండలతో కొంత మంది సిండికేట్‌గా ఏర్పడి పెద్దఎత్తున వాగులలో జేసీబీలను, ప్రొక్లైనర్లతో ఇసుక తవ్వకాలను సాగిస్తున్నారు. ఇలా తవ్వకాలు జరిపిన ఇసుకను నిర్మల్ జిల్లాలోనే కాకుండా నిజామాబాద్, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాలకు సైతం తరలించి రూ.కోట్లల్లో లావాదేవీలు కొనసాగిస్తున్నారు. అయితే జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టుల పరిధిలో గల వాగులకు ఆనుకొని ఉన్న సమీప గ్రామాల్లో అక్కడి వీడీసీలు ఆ వాగులను తమ గుప్పిట్లోకి తీసుకొని ఇసుక తవ్వకాలపై ఆజమాయిషి చలాయిస్తున్నాయన్న ఆరోపణలున్నాయి. దీనికి అనుగుణంగా తమ గ్రామాలకు ఆనుకొని ఉన్న వాగులలో ఇసుక తవ్వకాల కోసం అనేక గ్రామాల వీడీసీలు బహిరంగంగానే వేలం పాటలు నిర్వహించి లక్షల రూపాయలను వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. అయితే చాలా గ్రామాల్లో ఇసుక తవ్వకాల వ్యవహారంపై వివాదాలు జరుగుతున్నప్పటికీ వీడీసీల ఆధిపత్య ధోరణి కారణంగా ఈ వ్యవహారం బయటకి పొక్కడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే వాగులలో అక్రమ ఇసుక తవ్వకాలు, తరలింపుపై జిల్లా కలెక్టర్ కొరడా ఝులిపించేందుకు సిద్ధమవుతుండడం అంతటా చర్చనీయాంశమవుతోంది.

మూడు శాఖలతో కమిటీలు

ఇసుక అక్రమ తవ్వకాలు, సరఫరా నిరోధానికి మూడు శాఖలతో సమన్వయ నిఘా కమిటీలను ఏర్పాటు చేయబోతున్నారు. రెవెన్యూ శాఖతోపాటు మైనింగ్ పోలీసు శాఖల అధికారులు పోలీస్ స్టేషన్‌ల వారిగా కమిటీలను ఏర్పాటు చేసుకొని ఇక నిఘాతోపాటు తనిఖీలను ముమ్మరం చేయనున్నారు. గతంలో కూడా ఇలా కమిటీలను నియమించినా ఈ కమిటీలు ఆశించిన రీతిలో పనిచేయడం లేదన్న ఆరోపణలున్నాయి. అప్పటి కొంతమంది ప్రభుత్వపెద్దలతో ఒత్తిళ్లతో ఈ కమిటీలు నామమాత్రంగా మారిపోయాయన్న విమర్శలున్నాయి. అయితే ప్రస్తుతం జిల్లా కలెక్టర్ అక్రమ ఇసుక వ్యవహారంపై సీరియస్ చర్యలకు సిద్ధమవుతుండడంతో అక్రమార్కుల్లో భయాందోళనలు నెలకొంటున్నాయంటున్నారు.

సీసీ కెమెరాలతో పకడ్బందీ నిఘా..

జిల్లాలోని కడెంప్రాజెక్టు పరిధిలోగల పలికేరు వాగు అలాగే స్వర్ణప్రాజెక్టు పరిధిలోని స్వర్ణ వాగు పరివాహక ప్రాంతాలలో గల ఇసుక క్వారీల వద్ద ఒకటిరెండు రోజుల్లోనూ సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలంటూ కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. ముఖ్యంగా కడెంకు ఆనుకుని ఉన్న గోదావరి పరివాహకంలోని రాజుర, పెంబి తదితర ప్రాంతాలలో గల వాగులలో పెద్దఎత్తున ఇసుకతవ్వకాల దందా కొనసాగుతోంది. దీనికి తోడు స్వర్ణ ప్రాజెక్టు పరిధిలోని స్వర్ణ వాగు పరివాహక ప్రాంతాలైన మలక్ చించోలి, ఆలూర్, బోరిగాం, కాల్వ, వెంగ్వాపేట్, చిట్యాల, జాఫ్రాపూర్, మాదాపూర్ తదితర గ్రామాల్లోని వాగులలో పెద్దఎత్తున ఇసుక తవ్వకాల దందా కొనసాగుతోంది. దీనికారణంగా భూగర్భ జలాల మట్టం గణనీయంగా పడిపోతున్నట్లు సంబంధిత శాఖ అధికారులు నిర్ధారిస్తున్నారు. దీంతో కలెక్టర్ ఇసుక అక్రమ తవ్వకాలు సరఫరాపై ఉక్కుపాదం మోపారు. దీనికి అనుగుణంగానే వివిధ వాగుల పరివాహక ప్రాంతాలలో క్వారీలు ఉన్నచోట తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి అక్రమ తవ్వకాలపై ఇక పకడ్బందీగా నిఘా సారించాలని ఆదేశాలు జారీచేశారు. రెవెన్యూశాఖతోపాటు మైనింగ్ శాఖ అధికారులు సైతం ఇక నుంచి సీసీ కెమెరాల ద్వారా నిఘాను విస్తృతం చేయనున్నారు. రోజూ నిఘా నివేదికలను కలెక్టర్‌కు సంబంధిత అధికారులు అందించాలన్న ఆదేశాలు సైతం జారీఅయ్యాయి.

బహిరంగ వేలం పాటలపై నజర్

ఇకపై రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ చేపట్టబోతున్న కారణంగా ఇక అక్రమ ఇసుకదందాకు తెరపడనుంది. అయితే నిన్న, మొన్నటి వరకు ఇసుక దందా వ్యాపారానికి ఆయా గ్రామాల వీడీసీలు అనధికారిక అనుమతులను జారీ చేసేవి. గ్రామాల్లో బహిరంగ వేలం పాటలు నిర్వహించి తమ గ్రామ వాగుల్లోని ఇసుక క్వారీలను వేలం పాట దారులకు అప్పజెప్పేవి. ఈ టెండర్లను దక్కించుకున్న వ్యక్తులు వాగుల నుంచి జేసీబీలు, ప్రొక్లైనర్‌లతో తవ్వకాలు జరిపి పెద్దఎత్తున ఇసుక డంపులు ఏర్పాటు చేస్తున్నారు. అటు రాజకీయ నాయకులను ఇటు సంబంధిత అధికారులను వీడీసీలు ప్రభావితం చేస్తూ ఇసుకదందాకు ఊతమిస్తున్నాయన్న ఫిర్యాదులున్నాయి. తాజాగా కలెక్టర్ నిర్ణయం, నిరంతర తనిఖీలతో అక్రమ ఇసుక తవ్వకాలు, సరఫరాకు అడ్డుకట్ట పడనుంది.


రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ

పీఎస్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

సోన్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : సోన్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం డీఎస్పీ ఎ. గంగారెడ్డి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అలాగే రిసెప్షన్‌కు సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేసి ఫిర్యాదు దారుడితో మంచిగా మాట్లాడాలని తెలిపారు. అనంతరం స్టేషన్‌లోని పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సోన్ సీఐ నవీన్ కుమార్, సోన్ ఎస్సై కే. గోపి, సోన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

నేడు పూజా సామగ్రి దుకాణానికి వేలం

దిలావర్‌పూర్, డిసెంబరు26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కదిలి మాతాన్నపూర్ణ, పాపహరేశ్వరస్వామి దేవస్థానం కొబ్బరి కాయలు, ఇతర పూజ సామాగ్రి దుకాణం ఒక సంవత్సరానికి గాను వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్య నిర్వాహణాధికారి భూమయ్య తెలిపారు. ఆసక్తి ఉన్న వారు దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు జరిగే వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఘనంగా శ్రీ కాల్వ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం

దిలావర్‌పూర్, డిసెంబరు26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాల్వ అడవుల్లో కొలువైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీఅధ్యక్షురాలు, తెలంగాణ బీజేపీ సంస్థాగత ఎన్నికల కో-రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి తనయుడు సౌరబ్, కోడలు రోషిణిలతో ఈవేడుక నిర్వహించారు.

వైఎస్ఆర్ కాలనీలో సౌకర్యాలు కల్పించండి

- ఎమ్మెల్యేకు ఆదివాసీల వినతి

నిర్మల్ కల్చరల్, డిసెంబరు26 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ వైఎస్ఆర్ కాలనీలో నివాసముంటున్న ఆదివాసీలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని గురువారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఆదివాసి గిరిజన సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. మంచినీటి కొరత తీర్చాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం, మురికికాల్వలు, రోడ్లనిర్మించాలని చేపట్టాలని కోరారు. భీమ్‌రావు, ఆనంద్,అర్జున్,తొడసం శంభు పాల్గొన్నారు.

రూ.800 కోట్లతో నిర్మల్‌లో అభివృద్ధి పనులు చేశాం

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి


బీజేఎల్పీ నేత ఏలేటిని శాలువాతో సన్మానిస్తున్న దృశ్యం

సారంగాపూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ నియోజకవర్గంలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బండరేవు తండా సమీపంలో గల నాన్ మహారాజ్ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆయన హాజరై మాట్లాడారు. మండలంలో ఉన్నటువంటి ప్రతీ తండాకు బీటీ రోడ్ల నిర్మాణం జరిగేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చక ముందు సంబరాలను నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలను ప్రజలకు అందేలా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పడం తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై పోరాటం చేసి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. తమను ఆదరించి అండగా నిలిచి ఉన్న ప్రజలందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చూడతానని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, కరిపే విలాస్, రాంశంకర్ రెడ్డి, చెన్నా రాజేశ్వర్, తిరుమల చారి, శ్రీకాంత్ రెడ్డి, నారాయణ్‌లతో పాటు నాయకులు ఉన్నారు.

సాయిబాబా ఆలయ అభివృద్ధికి కృషి

- ఆలయ నూతన చైర్మన్ గంగోని బూరాజ్

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాకేంద్రంలోని శ్రీగండి రామన్న దత్తసాయిబాబా ఆలయ అభివృద్ధి కోసం డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సహకారంతో కృషి చేస్తానని ఆలయ నూతన చైర్మన్ గంగోని బూరాజ్ అన్నారు. గురువారం నూతన చైర్మన్‌తో పాటు ధర్మకర్తలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో ధర్మకర్త కత్తి సురేష్, మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి, నాయకులు గాజుల రవి కుమార్, శ్యామకూర రాము, సయ్యద్ అజహార్, శ్రీహరి, నర్సారెడ్డి, మహేందర్, తదితరులున్నారు.

ఆలయానికి రూ.25వేల విరాళం

లక్ష్మణచాంద, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రాజ రాజేశ్వర ఆలయ కమిటీకి నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఈటెల శ్రీనివాస్ రూ.25 వేలను గురువారం విరాళంగా అందజేశారు. ఆలయంలో ప్రతిష్ఠించబడిన ధ్వజస్తంభ వార్షికోత్సవ కార్యక్రమానికి ఈ మొత్తాన్ని ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓస రాజు, ఓస రవి, దొంతల రాజు, గాండ్ల హరీష్, గాండ్ల నరేందర్, ఈటెల లచ్చన్న, హన్మంతు, తదితరులున్నారు.


నియమాక పత్రాలను అందిస్తున్న బీజేపీ భైంసా టౌన్‌అధ్యక్షుడు మల్లేశ్వర్

'బూత్ కమిటీల పనితీరుపైనే పార్టీ భవితవ్యం'

భైంసా, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) క్షేత్రస్థాయిలో పనిచేసే బూత్ కమిటీల పనితీరుపైనే పార్టీ భవితవ్యం ఆధారపడి ఉంటుందని బీజేపీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్ పేర్కొన్నారు. గురువారం పట్టణ పరిధిలో పలు వార్డులలో పార్టీ బూత్ కమిటీల ఎన్నిక చేపట్టిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. సంస్థాగతంగా పార్టీని పటిష్ట పరచి అగ్రగామిగా నిలిపే ప్రక్రియలో బూత్ కమిటీలే ప్రధాన భూమిక పోషిస్తాయని వివరించారు. పార్టీలో క్రియాశీలకమైన బూత్ కమిటీలు సమర్ధవంతంగా పనిచేసి బీజేపీ బలోపేతానికి అంకితమవ్వాలని సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భైంసా మున్సిపాలిటిని కైవసం చేసుకునేందుకు గాను బూత్ కమిటీలు ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ఇందులో పార్టీ పట్టణ ప్రతినిధులు అల్లెం దిలీప్, భీమాశంకర్, సాయినాథ్ తో పాటు ఆయా వార్డుల శ్రేణులు పాల్గొన్నాయి.


భిక్షాటన చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

భిక్షాటన చేస్తూ సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసన

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం సమగ్రశిక్ష ఉద్యోగులు భిక్షాటన చేస్తూ నిరసన ప్రదర్శించారు. డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 17 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ... తమ జీవితాలు రోడ్లపై పడకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ దీక్ష 17 రోజులుగా కొనసాగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని తెలిపారు. ఉద్యోగుల క్రమబద్దీకరణ, విద్యాశాఖలో విలీనం, 30 శాతం వెయిటేజ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షుడు గంగారెడ్డి, రాజారత్నం, తిరుమల, గోదావరి, సౌజన్య, సునీత, ఉద్యోగులు పాల్గొన్నారు.


జెండా ఊపి బస్సు ప్రారంభిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

రాష్ట్రస్థాయి పోటీలకు తరలిన క్రీడాకారులు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు గురువారం హైదరాబాద్, హనుమకొండకు తరలివెళ్లారు. జిల్లా యువజన క్రీడల అధికారి బి. శ్రీకాంత్‌రెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. పేట కార్యదర్శి భోజన్న, ఎస్‌జీఎఫ్ రవీందర్‌గౌడ్, పీడీలు పీఈటీలు పాల్గొన్నారు.

'బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి'

కుబీర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రానున్న పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షులు ఏశాల దత్తాత్రి అన్నారు. గురువారం మండలంలోని హల్దా గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం బూత్ నాయకులను ఎన్నుకున్నారు. 48వ బూత్ అధ్యక్షులుగా చదల రాజు, కార్యదర్శిగా ఏ. నాగేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

5 నుంచి కడెం ఆయకట్టుకు నీటి విడుదల

- నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి: కడెం ఆయకట్టు రైతాంగ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్, డిసెంబరు26 (ఆంధ్రజ్యోతి): కడెం ఆయకట్టు రైతాంగం యాసంగి పంటసాగు చేసుకునేందుకు జనవరి 5 నుంచి సాగునీటిని విడుదల చేయనున్నట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ తెలిపారు. గురువారం కడెం మండలకేంద్రంలోని రైతు వేదికలో కడెం ఆయకట్టు పరిధిలోని కడెం, దస్తురాబాద్, జన్నారం మండలాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యాసంగి పంటకు విడుదల చేసే నీటిని వృధా చేయకుండా బొట్టుబొట్టును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా కొంతమంది పనిగట్టుకుని పర్యటనలు చేస్తున్నారని అటువంటి వారి మాటలను నమ్మవద్దన్నారు. గత ప్రభుత్వం కడెం ప్రాజెక్టును తీవ్ర నిర్లక్ష్యం చేస్తే దాని పర్యావసరంగా ఈ ప్రాంత రైతులు పంటలు కోల్పోయారన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పడిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క కృషితో ప్రాజెక్టు మరమ్మతులకు రూ. 9.46 కోట్ల నిధులను మంజూరు చేయించానన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు సురక్షితంగా ఉందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేవారిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, జన్నారం మండలాల కాంగ్రెస్ నాయకులు, రైతులు, ఇరిగేషన్ అధికారులున్నారు.

రోగులకు వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టండి

కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దీర్ఘకాలంగా వైద్య సేవలు అందక రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. స్థానికంగా విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి రెగ్యులర్‌గా రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులకు కనీసం మందులు కూడా అందుబాటులో ఉంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆసుపత్రి పరిస్థితిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇక్కడి వైద్యుల పనితీరులో మార్పు లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి రెగ్యులర్‌గా సేవలందించే వైద్యులతో పాటు సిబ్బందిని పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు లింగన్న, తదితరులు ఉన్నారు.